క్లుప్తంగా

ఇళ్ల మధ్య పారుతున్న మురుగు



కాలనీలో ఏరులై పారుతున్న డ్రైనేజీ నీరు

యాచారం: మండల పరిధిలోని నానక్‌నగర్ గ్రామంలోని పలు కాలనీల్లో డ్రైనేజీ నీరు ఏరులై పారుతుంది. కొద్ది రోజులుగా డ్రైనేజీ కాల్వలు నిండి కాలనీల్లోని ఇళ్ల మధ్యన పారుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ మాజీ సర్పంచ్ దంతుక పెద్దయ్య పేర్కొన్నారు. దీంతో దుర్వాసన వచ్చి ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. తీవ్ర ఉక్కపోతకు రాత్రిళ్లు మిద్దెలపై నిద్రపోతుంటే దుర్వాసనను భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

మార్కెట్‌లో నీటి సౌకర్యం కల్పించండి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రవీందర్

ఆమనగల్లు: మార్కెట్ యార్డులో రైతుల సౌకర్యార్థం మిషన్ భగీరథ నీరు అందించాలని ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్ల రవీందర్ కోరారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ శంకర్‌నాయక్‌ను కలిసి వినతిపత్రం అందించారు. వివిధ గ్రామాల నుంచి రైతులు వ్యవసాయ మార్కెట్ యార్డుకు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ నీరు అందించాలని ఆయన కోరారు. అలాగే మార్కెట్ యార్డు ఆవరణలో ఉన్న విద్యుత్ స్తంభాలకు బల్బులు ఏర్పాటు చేయాలని సూచించారు.

నేడు మహాత్మా బసవేశ్వరుడి జయంతి



బసవేశ్వరుడి విగ్రహం

ఇబ్రహీంపట్నం: మహాత్మా బసవేశ్వరుడి 892వ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై ఆయన విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే స్థానిక శ్రీభవాని నాగలింగేశ్వరాలయంలో పూజలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని సంఘం సభ్యులు కోరారు.

విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

ప్రిన్సిపాల్ సర్వేశ్వర్‌రెడ్డి

షాద్‌నగర్: విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న కృషి ఎనలేనిదని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను మంగళవారం ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దాతల సహకారంతో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కార్పొరేట్ స్థాయిలో నిర్మిస్తుండటం హర్షణీయమన్నారు. పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించారని, అదేవిధంగా కళాశాలకు ఫర్నిచర్, క్రీడా సామగ్రి సమకూర్చారన్నారు. కళాశాలలో 71.6శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేత తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులు ఫలితాలు సాధించడం హర్షణీయమన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు కరుణ, షామిలి, ఉమా, అరుంధతి, కిరణ్, శ్రీదేవి, జ్యోతి, రాజు, ఆయాజ్ అలీ, జ్ఞానేశ్వర్, లక్ష్మీ, బాలశ్రీ, భాస్కర్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి
- కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



కడ్తాల్: లబ్ధిదారులతో ఎమ్మెల్యే కసిరెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ నర్సింహారెడ్డి తదితరులు

ఆమనగల్లు: ప్రజాభీష్టానికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రజాపాలనలో అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మంగళవారం వివిధ మండలాలకు చెందిన పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పార్టీ నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజాపాలన సాగిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మాడ్గుల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొండల్‌రెడ్డి, నాయకులు సురేందర్‌రెడ్డి, రామకృష్ణ, బాబా, జగన్‌గౌడ్, రమేశ్‌గౌడ్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి పేదలకు వరం

కడ్తాల్: సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలో 57 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీసింగ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం వరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, తహసీల్దార్ ముంతాజ్, ఎంపీడీఓ సుజాత, ఏఓ శ్రీలత, డైరెక్టర్లు శ్రీను, వెంకటేశ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, సురేందర్‌రెడ్డి, బీచ్యానాయక్, తిరుపతిరెడ్డి, బీక్యానాయక్, చందోజీ, నరేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

స్థలం కేటాయింపునకు కృషి

ఆమనగల్లు: పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని మంగళవారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదీలాల్ సత్కరించారు. సబ్‌కోర్టు ఏర్పాటు, నూతన భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు, ధుల మంజూరు గురించి న్యాయవాదులు వినతి పత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆమనగల్లులోని కోర్టు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. భవన నిర్మాణానికి స్థలం కోసం అధికారులను ఇప్పటికే సర్వే చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. కార్యక్రమంలో పీసీబీ సభ్యుడు బాలాజీసింగ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు లక్ష్మణశర్మ, జగన్, బార్ అసోసియేషన్ సభ్యులు రామకృష్ణ, ఆంజనేయులు యాదవ్, విజయ్‌కుమార్‌గౌడ్, కృష్ణ, మల్లేశ్, శేఖర్, గణేశ్‌గౌడ్, సంతోష్, దేవేందర్, శ్రీనివాస్, శిరీష్, మహేశ్, శివ, నరేందర్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.



యాదీలాల్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

కొనసాగుతున్న ఇళ్ల సర్వే



ఇబ్రహీంపట్నంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అధికారులు

ఇబ్రహీంపట్నం: మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల కోసం సర్వే కొనసాగుతుంది. 500 ఇళ్లను ఈ మున్సిపాలిటీకి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మంజూరు చేశారు. కానీ ఇండ్ల కోసం 4563 దరఖాస్తులందాయి. అందులో ఇంటి స్థలం లేని వారు(ఎల్1) 975 మంది, ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారు(ఎల్2) 1300 మంది, స్థలం, ఇల్లు లేని వారు(ఎల్3) 2450 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇంటి స్థలం ఉండి ఇళ్లు లేని వారిలో 500 మందిని ఎంపిక చేసేందుకు రీ సర్వే కొనసాగుతుంది. గెజిటెడ్ ఆఫీసర్ బృందం, వార్డు ఆఫీసర్‌తో కలిసి దరఖాస్తుదారుల ఇంటింటికి వెళ్లి మంగళవారం పరిశీలిస్తున్నారు. ఈ నెల 20 నుంచి చేపట్టిన ఈ సర్వే బుధవారంతో ముగుస్తుంది. ఈ నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తారు. తదుపరి కలెక్టర్, ఎమ్మెల్యే, ఇందిరమ్మ కమిటీ సమక్షంలో లబ్ధిదారుల తుది ఎంపిక ప్రక్రియ చేపడుతారు.

కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సంజీవ



అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా యంజాల సంజీవ ఎన్నికయ్యారు. ఆయనతో పాటు ఉపాధ్యక్షులుగా రవీందర్, తోట విజేందర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా విక్రమ్‌బాబు, సంయుక్త కార్యదర్శులుగా దేశారను మహేశ్‌గౌడ్, పందుగుల రమేష్‌బాబు, కోశాధికారిగా సోమగోని రమేశ్‌గౌడ్, సలహాదారుడిగా పోలెపల్లి రాజు, కార్యవర్గసభ్యులుగా లింగస్వామి, సందీప్‌శివరాజ్‌సింగ్, లక్ష్మణ్, ప్రవీణ్, స్వామి, కరుణ్ కుమార్, నారాయణ, అఖిల్‌లను ఎన్నుకున్నట్లు ఈ సంఘం ఒక ప్రకటనలో తెలిపింది.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు సత్యనారాయణరెడ్డి, నాయకులు

చేవెళ్ల: మున్సిపాలిటీ పరిధిలోని మల్కాపూర్ వార్డులో రూ.10లక్షల (ఎమ్మెల్యే ఎస్సీ సబ్‌ప్లాన్) నిధులతో సీసీరోడ్డు నిర్మాణ పనులను మంగళవారం రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మర్పల్లి జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు మాలతి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ బి.యాదిరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రవీందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గడువు సమయం పొందుపర్చాలి

సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: భూ భారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారానికి నిర్ణీత కాలాన్ని పొందుపర్చాలని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి సూచించారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. భూ భారతి చట్టంలో గ్రామాల వారీగా ఉన్న కుంటలు, చెరువులు, నక్షలు, ప్రభుత్వ, అసైన్డ్ భూముల పూర్తి వివరాలను పొందుపర్చాలని కోరారు. అదే విధంగా భూభారతి ద్వారా స్వీకరిస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి సమయం కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

సమయపాలనేదీ?

- పీహెచ్‌సీలో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు
- వైద్యులు లేకపోవడంతో రోగులకు తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు



వైద్యురాలు, సిబ్బంది లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

కేశంపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు, సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ అన్నారు. మంగళవారం అనారోగ్యంగా ఉండటంతో ఆస్పత్రికి వెళ్లినట్లు ఆయన తెలిపారు. సాయంత్రం మూడు గంటలకే ఆస్పత్రిలో వైద్యురాలు, సిబ్బంది లేరని ఆయన ఆరోపించారు. వైద్యురాలితో పాటుగా కొంతమంది సిబ్బంది హైదరాబాద్ నుంచి రాకపోకలు సాగిస్తున్నారని, వారు సమయానికి రావడం లేదని పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి బస్సు వచ్చిన సమయానికే రావడం, మళ్లీ బస్సులు వెళ్లే సమయానికే వెళ్లడం ప్రతిదినం పారిపాటిగా మారిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు గతంలో ప్రభుత్వ ఆస్పత్రికే వచ్చేవారని, ప్రస్తుతం వైద్యురాలు, సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో రోగుల సంఖ్య తగ్గిందని ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బయోమెట్రిక్ లేదా ఫేస్ రికగ్నైజర్‌ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ఉచిత వైద్య శిబిరం

కేశంపేట: మండల పరిధిలోని వేములనర్వ గ్రామంలో మంగళవారం జిమ్స్ ఆస్పత్రి వైద్యులు వైద్య శిబిరం నిర్వహించారు. మైత్రి యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని మదర్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల ఆవరణలో నిర్వహించిన వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన 128 మందికి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. వీరిలో 12 మందికి మెరుగైన వైద్యం కోసం ముచ్చింతల్ వద్ద ఉన్న జిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అవసరమైన వారిని గుర్తించి వారికి మందులు అందించారు. కార్యక్రమంలో జిమ్స్ ఆస్పత్రి వైద్యులు రఘునందన్, మృదుల, సల్మాన్‌తో పాటు సిబ్బంది నాయుడు, సురేష్‌గౌడ్, మైత్రి యువజన సంఘం అధ్యక్షులు మనోహర్‌గౌడ్, మల్లేశ్, ఆనంద్ పాల్గొన్నారు.

నీటి ఎద్దడిపై ఆరా

గ్రామాల్లో పర్యటించిన ఎంపీడీఓ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ



తాడిపర్తిలో బోరుబావిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

యాచారం: ఎండల వేళ మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో మండలంలోని పలు గ్రామాల్లో నీటి ఎద్దడి నెలకొంది. తాడిపర్తి, కుర్మిద్ద, నక్కర్తమేడిపల్లి తదితర గ్రామాల్లోని ప్రజలు నీటి సమస్య ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రాజు, ఏఈలు సుభాష్, కార్తీక్‌లతో కలిసి ఆయా గ్రామాల్లో పర్యటించారు. మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా సరఫరా అవుతున్నాయా లేదా అని ఆరా తీశారు. పలుచోట్ల నీళ్లు రావడం లేదని స్థానికులు మొర పెట్టుకున్నారు. ఎండిపోయిన నీటి ట్యాంకులను చూయించారు. గ్రామాల్లో బోరుబావుల నీళ్లయిన సరఫరా చేసి దాహార్తి తీర్చాలని ఎంపీడీఓకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తామన్నారు. ఎండల తీవ్రత మరో రెండు నెలల పాటు కొనసాగే అవకాశం ఉండడంతో మిషన్ భగీరథ నీళ్లతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని సూచించారు. అలాగే గ్రామాల్లోని బోరుబావులకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు.

బెల్లి లలిత ఆశయ సాధనకు కృషి



కార్యక్రమంలో పాల్గొన్న యాదవ సంఘం నాయకులు

మంచాల: మలి దశ తెలంగాణ ఉద్యమకారిణి బెల్లి లలిత ఆశయ సాధనకు కృషి చేయాలని యాదవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ మంచాల మండల యువజన సంఘం అధ్యక్షుడు కసరమోని రాజేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో బెల్లి లలిత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనాడు తెలంగాణ ఆత్మ గౌరవం, అస్థిత్వం కోసం ఆంధ్రా పాలకుల అవమానాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన నాయకురాలన్నారు. వలస పాలనకు వ్యతిరేకంగా ఊరూరా తిరుగుతూ ఉద్యమాన్ని రగిలించిన యోధురాలు అన్నారు. ఆమె ఆశయ సాధనకు ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఐలయ్య, వెంకటేశ్, యాదయ్య, ఐలేశ్, మల్లేశ్, ప్రశాంత్‌యాదవ్, సత్యం, శివ, మధు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు కృషి

కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అభిషేక్‌రెడ్డి



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అభిషేక్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: భారత రాజ్యాంగాన్ని రక్షించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పార్టీ ఆదిబట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు గౌని బాల్‌రాజ్ అధ్యక్షతన జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అభిషేక్‌రెడ్డి హాజరై కొంగరకలాన్‌లో అంబేడ్కర్, గాంధీజీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. రాజ్యాంగంతోనే ప్రజల బతుకులు బాగుపడతాయని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యులు మహిపాల్, లక్ష్మీపతిగౌడ్, మాజీ సర్పంచ్ శేఖర్‌గౌడ్, నాయకులు శివకుమార్, వెంకటేశ్వర్లు, యాదగిరి, శంకర్‌గౌడ్, దాసు, రాజు, కృష్ణారెడ్డి, అయిలయ్య, లక్కరాజు, ప్రశాంత్, ప్రవీణ్‌గౌడ్, శేఖర్, నర్సింహ, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

పోచమ్మ దేవాలయంలో పూజలు

షాద్‌నగర్: చైత్రమాసాన్ని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్‌లోని 12వ వార్డు వివేకానంద కాలనీలో ఉన్న పోచమ్మ దేవాలయంలో మంగళవారం సాయిమిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి వెండి ఆభరణాలు ముక్కుపుడుక, బొట్టు, కళ్లు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మాజీ కౌన్సిలర్ వెంకట్‌రాంరెడ్డి, నాయకులు ప్రదీప్, రఘుమారెడ్డి, ముత్యాలు, కైలాస్‌నాథ్, ప్రసాద్, కుమార్, శ్రీశైలం, విజయ్, నరేశ్, తేజ, సుదర్శన్, సంతోష్, రవి, సురేష్, సాయి, కృష్ణ, నరేందర్, నరేశ్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కొందుర్గు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. రైతులు పండించిన వరి ధాన్యానికి ఏ గ్రేడ్‌కు రూ.2320ల మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రవాణా, హమాలీ, గోనె సంచుల కొరత రాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయంలో నూతన పద్ధతులు పాటించాలని, వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలతో రైతులు ముందుకు సాగాలని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లు బక్కన్నయాదవ్, దామోదర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మల్లేశ్, కరుణాకర్, భాస్కర్, నవీన్, భరత్, రవినాయక్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బస్వం, ఇబ్రహీం, బాల్‌రాజ్‌గౌడ్, సుదర్శన్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి, కుమారస్వామి, పురుషోత్తంరెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, రఘునందన్ పాల్గొన్నారు.